క్లుప్తంగా

ఆలయ అభివృద్ధికి కృషి



నెల్లికుదురు: శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ అన్నారు. మండలంలోని శ్రీరామగిరి గ్రామంలోని గుట్టపై వెలసిన పురాతన శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ఎమ్మెల్యేకు పూర్ణ కుంభంతో ఆహ్వానం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని అక్కడే ఉన్న విద్యుత్ ఎస్ఈ నరేష్‌కు సూచించారు. గుట్టపైకి భక్తులు ఎక్కేందుకు మెట్ల సౌకర్యం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి పాటు పడతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు సత్యపాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, నాగరాజు, యాదగిరి పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

కొత్తగూడ: మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ మోడల్ క్రీడా పాఠశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని హెచ్‌ఎం తోలెం దేవదాస్ సూచించారు. 2024–25 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో 40, ఆరో తరగతిలో 1, 7వ తరగతిలో 4, 8వ తరగతిలో 1, 9వ తరగతిలో 4, పదో తరగతిలో 10సీట్లు కాళీగా ఉన్నట్లు తెలిపారు. దీంతోపాటు హైదరాబాద్ బోయినపల్లిలో గల వాటర్ స్పోర్ట్స్ పాఠశాలలో 5వ తరగతిలో చేరాలకునే గిరిజన విద్యార్థులు స్థానిక పాఠశాలలో కాని, జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ జిల్లా కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వీరికి ఈనెల 11నుంచి 13 వరకు పాఠశాలలో పోటీలు నిర్వహించి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

చట్ట సభల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించాలి

నెహ్రూసెంటర్: చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్య, మాదిగ మహిళా జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక అన్నారు. మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సృష్టికి మూలమైన మహిళల మనుగడకు ప్రభుత్వ రక్షణ చర్యలు తీసుకోవాలని, లింగ వివక్ష లేని నూతన సమాజ నిర్మాణం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో లక్ష్మీ, ఉపేంద్ర, దుర్గమ్మ, కందుల మాకమ్మ, అనూష, ప్రవళిక, అనుశ్రీ పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు శంకుస్థాపన



బయ్యారం: మండలకేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళితుల హక్కుల కోసం పోరాడిన మహానుభావుడి విగ్రహం బయ్యారంలో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో నాయకులు పీరయ్య, మహేందర్, శ్రీనివాస్, రాజేష్ పాల్గొన్నారు.

సహస్ర లింగార్చన



మహబూబాబాద్ రూరల్ : మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సెంటర్‌లో శుక్రవారం సహస్రలింగార్చన, శివలింగ క్షీరాభిషేకం పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్, రూరల్ ఎస్సై దీపికరెడ్డి, భక్తులు శివలింగాలను దర్శించుకుని పూజలు చేసి, క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బి.కె.సుజాత, డాక్టర్ రంజిత్ రెడ్డి, యాదగిరి, గణేశ్, సుజాత, లలిత పాల్గొన్నారు.

ఆలయానికి మైక్‌సెట్ బహూకరణ



గూడూరు: మండలంలోని ఊట్ల గ్రామంలో హనుమాన్ దేవాలయానికి శుక్రవారం గూడూరుకు చెందిన వ్యాపారవేత్త ఏపూరు శ్యాంసుందర్‌రెడ్డి మైక్‌సెట్ బహూకరించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా బాధ్యులు మేరుగు నరేష్‌గౌడ్, శ్రీనివాస్, భాస్కర్ పాల్గొన్నారు.

వైభవంగా శివరాత్రి వేడుకలు

మానుకోటలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే మురళీనాయక్ పూజలు



కురవి: వీరభద్రస్వామి ఆలయంలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, తదితరులు



చిన్నగూడూరు: ఉగ్గంపల్లి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పూజలు



గార్ల: శివాలయంలో పూజలో పాల్గొన్న భక్తులు



జిల్లా వ్యాప్తంగా శివాలయాల్లో శుక్రవారం మహాశివరాత్రి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకొని పూజలో పాల్గొన్నారు. క్యూలో నిలబడి స్వామి వారిని దర్శించుకున్న భక్తులు స్వామి వారికి పసుపు, కుంకుమ సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణాలు శివనామస్మరణతో మార్మోగాయి. అనంతరం ఆలయాల్లో భక్తులకు అన్నదానం చేశారు.

\- సాక్షి నెట్‌వర్క్



తొర్రూరు: శివాలయంలో..



దంతాలపల్లి: జలాభిషేకానికి వచ్చిన మహిళలు



మరిపెడ శివాలయంలో హోమం..



కురవి: పూజలో పాల్గొన్న శంకర్‌నాయక్



నర్సింహులపేట శివాలయంలో..



డోర్నకల్ శివాలయంలో..



కొత్తగూడ: గుండం శివాలయంలో..



గంగారం: గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు..



కేసముద్రం: కాట్రపల్లి శివాలయంలో..



బయ్యారం: జగ్గుతండాలో శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



మహబూబాబాద్ రూరల్: శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్న భక్తులు



గూడూరు: శివాలయంలో అభిషేకం..

మహిళా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం



మాట్లాడుతున్న ఝాన్సీ

నెహ్రూసెంటర్: కేంద్ర ప్రభుత్వ మహిళా వ్యతిరేక విధానాలపై, మహిళల హక్కుల సాధన కోసం పోరాటాలు నిర్వహించాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ పిలుపునిచ్చారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని భట్టు అంజయ్య భవన్‌లో జిల్లా స్థాయి మహిళా సదస్సు సంఘం జిల్లా అధ్యక్షురాలు తిరుపతమ్మ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ.. మహిళలపై దాడులు, దౌర్జన్యాలు నిత్యకృత్యంగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల రక్షణ కోసం, చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించడంపై ప్రభుత్వాలు దృష్టి సారించాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘ కార్యాలయం నుంచి జిల్లా కేంద్రంలోని మదర్ థెరిస్సా సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ మంద పద్మ, సామ రజిత, రమణమ్మ, స్నేహబిందు, సోమక్క, యాకుబ్, కవిత, అనిత పాల్గొన్నారు.

రైతులపై కేసులు ఎత్తివేయాలి



మాట్లాడుతున్న జగ్గన్న

నెహ్రూసెంటర్: రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పోరాడుతున్న రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) జిల్లా కన్వీనర్ ముల్కూరు జగ్గన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని జగన్నాథం భవన్‌లో ఎస్‌కేఎం జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు ఉద్యమ సమయంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. రైతు వ్యతిరేక విధానాలకు ఈనెల 9నుంచి 13 వరకు కలెక్టరేట్, మండలాల తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించాలన్నారు. 14న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో నల్లపు సుధాకర్, గుజ్జు దేవేందర్, గునిగంటి రాజన్న, డి.సత్రు, ఎస్‌కె తాజ్‌పాష పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నర్సింహులపేట: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని హైస్కూల్‌లో జోనల్ స్థాయి కబడ్డీ క్రీడాపోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. అలాగే ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. రాజీవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో యాదగిరి, యాకన్న, శ్రీకాంత్, యాకస్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జినుకల రమేష్, రజినీకాంత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రామకృష్ణ, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్, అనిల్, యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

పదవులకు రాజీనామా చేయాలి



మాట్లాడుతున్న జెడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్

తొర్రూరు: పదవులు అనుభవిస్తూ స్వలాభాపేక్షతో కాంగ్రెస్‌లో చేరిన తొర్రూరు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు భేషరతుగా పదవులు వదులుకోవాలని జెడ్పీఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఆరో వార్డులో బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి భిక్షతో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు పొందిన మంగళపల్లి రామచంద్రయ్య, సురేందర్ రెడ్డి, ఇద్దరు కౌన్సిలర్లు ద్రోహులని తెలిపారు. రానున్న రోజుల్లో వీరికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, నాయకులు రాయిశెట్టి వెంకన్న, ధరావత్ జైసింగ్, ఉపేందర్, ఆశయ్య, స్వామి, రమేష్, సోమయ్యలు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

మహబూబాబాద్ రూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ఉత్తర తండా జీపీ పరిధిలో గల గుర్రాలగుట్ట తండాలోని వృద్ధుల ఆశ్రమంలో శుక్రవారం రూరల్ ఎస్సై దీపకరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లాల్ సింగ్, చిన్ని, భరత్, తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి ఆటో బోల్తా

ఐదుగురికి గాయాలు

కేసముద్రం: అదుపుతప్పిన ఆటో బోల్తా కొట్టి, ఐదుగురికి గాయాలైన సంఘటన మండలంలోని కోరుకొండపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గూడూరు మండలం అప్పరాజుపల్లి గ్రామానికి చెందిన సుమారు పదిమంది కుటుంబ సభ్యులు కొమురవెల్లి మల్లన్నను దర్శించుకునేందుకు ఆటోలో బయలుదేరారు. ఈ క్రమంలో కేసముద్రం మీదుగా వెళ్తున్న ఆటో కోరుకొండపల్లి గ్రామ సమీపంలోని క్రాస్‌రోడ్డు వద్ద ఒక్కసారిగా అదుపుతప్పి పల్టీ కొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న మాన్యం మల్లేష్ తలకు, కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలు కాగా, సురంబ, శిరీష, వీరయ్య, లక్ష్మీలకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో మానుకోట జిల్లా ఆసుపత్రికి తరలించారు.

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయం

మరిపెడ రూరల్: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పార్టీ జిల్లా నాయకుడు వంటికొమ్ము యుగేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అబ్బాయిపాలెం కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను యుగేందర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు షరీఫ్, వీరయ్య, ఉపేందర్, యాదగిరి, ఏపీఓ మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం



కురవి: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్



మహబూబాబాద్ అర్బన్: గాదెరుక్మారెడ్డి హైస్కూల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు



మహబూబాబాద్ రూరల్: మహిళలకు సన్మానం



దంతాలపల్లి: మానవహారంలో మహిళలు

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, మహిళలను సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమి లేదని, పురుషులతో సమానంగా మహిళలు అన్నిరంగాల్లో ముందుకు సాగుతున్నారన్నారు. మహిళలను మోసం చేసి అధికారంలో కాంగ్రెస్ పార్టీ వచ్చిందన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్

సంక్షిప్త సమాచారం

ఆదివాసీలకే ఇవ్వాలి

గంగారం: మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం ఆదివాసీలకే ఇవ్వాలని కోరుతూ ఆదివాసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వినతిపత్రాన్ని అందించారు. ప్రొఫెసర్ ఈసం నారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎంపీ సీటు కేటాయించడంపై హర్షం

గార్ల: మహబూబాబాద్ ఎంపీ సీటు మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్‌కు కేటాయించడంపై కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు శుక్రవారం హర్షం వ్యక్తం చేశాడు.

చలివేంద్రం ఏర్పాటు

మరిపెడ రూరల్: మండలంలోని అబ్బాయిపాలెం శివారు కొండపై గల అగస్తేశ్వర ఆలయంలో భక్తుల దాహార్తి తీర్చేందుకు సాయి అక్షిత ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ సీహెచ్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

మసీదు కమిటీ అధ్యక్షుడిగా సలీం

డోర్నకల్: డోర్నకల్ ఉస్మానియా మసీదు కమిటీ అధ్యక్షుడిగా ఎస్‌కె సలీం ఎన్నికయ్యాడు. స్థానిక మసీదు ఆవరణలో శుక్రవారం ఎన్నిక నిర్వహించారు.

కల్యాణ మండపం ఆధునీకరణ

మరిపెడ రూరల్: మరిపెడ మండలం అబ్బాయిపాలెం శివారు కొండపై గల అగస్తేశ్వర ఆలయంలోని కళ్యాణ మండపాన్ని అదే గ్రామానికి చెందిన దాత డాక్టర్ మడిపెద్ది రమేష్ ఆధునీకరించారు. శుక్రవారం మండపాన్ని ఆయన సందర్శించారు. దాత రమేష్‌ను అబ్బాయిపాలెం భక్తులు అభినందించారు.

నాయకుడి మృతి

గార్ల: సీపీఎం మండల సీనియర్ నాయకుడు కాగితపు వెంకటి(87) అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందాడు. నాయకుడు కందునూరి శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, నాగేశ్వరరావు, ఈశ్వర్‌లింగం తదితరులు వెంకటి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చిన్నగూడూరు: మండల కేంద్రంలో రూ. 20లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో రావుల రంగారెడ్డి, గాడిపెల్లి శ్రీశైలం, నర్సయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పెంపకంతో ఉపాధి

తొర్రూరు రూరల్: గొర్రెల పెంపకంతో ఉపాధి లభిస్తుందని నాబార్డు ఏజీఎం ఎల్.చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని ఫత్తేపురంలో సాయి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గొర్రెల పెంపకంపై శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ మేనేజర్ కృష్ణప్రసాద్, అధికారి వెంకన్న, కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

కంఠమహేశ్వరస్వామికి బోనాలు



గార్ల: మహాశివరాత్రి పండును పురస్కరించుకొని గౌడ కులస్తుల ఆరాధ్యదైవం కంఠమహేశ్వరస్వామికి శుక్రవారం పట్టణ గౌడసంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కోల కుమార్‌గౌడ్, తోడేటి శ్రీనుగౌడ్, కందునూరి శ్రీనివాస్, తాళ్లపల్లి కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

గర్భిణులకు సామూహిక సీమంతాలు



మహబూబాబాద్ అర్బన్: భారతీయ సంస్కృతిలో మహిళల స్థానం గొప్పదని దళిత హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షురాలు ఇరుకుళ్ల లక్ష్మి, 31 వార్డు కౌన్సిలర్ దాసరి అర్షిక రావీష్ అన్నారు. సనాతన మహిళా శక్తి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని హనుమంతునిగడ్డ అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో దళిత హిందూ పరిషత్ కార్యనిర్వాహక్ గొర్రె చిట్టిబాబు, మహిళా శక్తి అధ్యక్షురాలు కుక్కమూడి సాయిలమ్మ, ఉపాధ్యక్షురాలు పుచ్చకాయల ఉదయమ్మ, అంగన్‌వాడీ టీచర్లు నెమ్మది భారతమ్మ, ఉమావతి పాల్గొన్నారు.